

మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం । 22 । జూన్ । 2023 । పేజీలు : 6


## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి: డీఎస్పీ నాగేశ్వర్ రావు



**చింతపల్లి జూన్ 21(మనం న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని దేవరకొండ డీఎస్పీ నాగేశ్వర్ రావు అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాల్లో భాగంగా ఈఈ సురేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ మేరకు మైన్‌లీజ్ ఏరియా13, 439 హెక్టార్ల విస్తీరణంలో ఫిల్డ్ స్టార్‌ను 14, 250 టీపీఏ 9, 942, 23టీపీఏ ఉత్పత్తి సామర్థ్యం పెంచడానికి రైతులు సహకరించాలని సూచించారు. ఈ నేపథ్యంలో కొందరూ జోక్యంచేసుకోని గ్రామంలో మైనీంగ్ ఏర్పాటు చేస్తే భూమిలో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని వారు అధికారులతో వాగ్వాదం చేశారు. డీఎస్పీ నాగేశ్వర్‌రావు రంగప్రవేశం చేసుకోని రైతులకు నచ్చచెప్పడం ద్వారా గొడవ విరమించారు. ఈ సమావేశంలో దేవరకొండ ఆర్డీవో గోపీరాం, సీఐ విఠల్ రెడ్డి, ఎస్సై సతీష్ రెడ్డి, తహసీల్దార్‌విశాలక్షీ, రైతులు పాల్గొన్నారు.

## క్రీడా రంగం బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మెరుగుపడిందిః మంత్రి



**సూర్యాపేట టౌన్ జూన్ 21 మనం న్యూసః** క్రీడా రంగం బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే మెరుగుపడిందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 37 ఎడిషన్ ఒలంపిక్స్ డేను ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుండి ట్యాంక్‌బండ్ వరకు నిర్వహించిన 2కే రన్ ను మంత్రి జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... గత పాలకుల హయంలో క్రీడా రంగాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసిఆర్ సారథ్యంలో అన్ని రంగాలలో అభివృద్ధిని నేడు చుస్తున్నామని, క్రీడా రంగం అభివృద్ధిలో దేశానికే తెలంగాణ దిక్సూచిగా మారిందన్నారు. చిన్నతనం నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలువాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలను నిర్మించి గ్రామీణ యువతకు అండగా నిలిచామని, గ్రామ స్థాయి నుండే వివిధ విభాగాల్లో ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ యువత రాణించాలని ఆకాంక్షించారు. మిగతా రంగాలవలే క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తు దేశంలో మొదటి స్థానంలో నిలుపాలన్న సిఎం కేసిఆర్ ఆలోచనలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డి, సోర్ట్స్ అధికారి వెంకట్‌రెడ్డి, విద్యాశాఖ అధికారి ఆశోక్, ఒలంపిక్స్ కన్వీనర్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ కాలంలో ప్రతి పనిలో వ్యాయామం ఉండేదిః డిఎంహెచ్‌ఓ




**సూర్యాపేట టౌన్ జూన్ 21 మనం న్యూసః** పూర్వకాలంలో ప్రతి పనిలో వ్యాయామం ఉండేదని, ప్రస్తుతం యాంత్రిక విధానంలో ప్రతి పని సుఖమయమై, తక్కువ సమయంలో పనులు పూర్తి అవుతున్నాయని డిఎంహెచ్‌ఓ కోటా చలం అన్నారు. బుధవారం గిరిజన గురుకుల మహిళా డీగ్రీ కళాశాల లో అంతార్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర సమాచార, ప్రసార మంత్రత్వ శాఖ పరిధిలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... నాడు ప్రజలు ఎ పనిలో యంత్రాలను ఉపయోగించలేదని, చేతులతోనే వడ్లను దచ్చడం, నాగలితో పోలాన్ని దున్నడం, ఇతర పోలం పనులను చేయడం, వంట వండుకోవడానికి కట్టెలను కొట్టడం, ఇంటి ముందు ఉడ్చి కల్లాపు చల్లడం వంటి పనులను చేసేవారు కనుకనే ఎంతో ఆరోగ్యంగా ఉండేవారన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతిరోజు ఉదయం కనీసం ఒక గంట పాటు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని అన్నారు. తప్పకుండా ప్రతి ఒక్కరు యోగా, వ్యాయామం తప్పకుండా చేయాలని సూచించారు. అనంతరం యోగా ఫర్ హెల్త్ అనే అంశంలో వ్యాసరచనలో పోటిలో పాల్గోన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షేత్ర స్థాయి ప్రచార అధికారి కోటేశ్వరర్రావు, కళాశాల ప్రిన్సిపాల్ సునీల , యోగా గురువు రాధికా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## యోగా సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించవచ్చు

### – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**భువనగిరి, జూన్ 21 (మనం న్యూస్):** యోగా సాధన ద్వారా స్థిరమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించవచ్చని జిల్లా కలెక్టరు పమేలా సత్పథి అన్నారు.బుధవారం నాడు ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మనిషి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక కోణాలన్నిటిని సంయోగపరిచి స్థిరమైన, సంతృప్తికరమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించడానికి యోగా దోహదం చేస్తున్నదని, ప్రతిరోజూ దైనందిక జీవితంలో అనేక సమస్యలతో సతమవుతున్న ప్రజలు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఒత్తిడిని దూరం చేసుకోవడానికి 20 నుండి 30 నిమిషాలు యోగా చేయడం చాలా అవసరమన్నారు. ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ఒత్తిడి దూరం చేసుకోవడానికి 20 నుండి 30 నిముషాలు సీటు నుండి లేచి నడవడం, శరీర కదలికలు పాటించడం ద్వారా నొప్పులు, వత్తిడిని దూరం చెయ్యవచ్చని, యోగా కొన్ని రోజులు చేసి ఆపకూడదని, ప్రతి రోజు పాటిస్తేనే ఆరోగ్య ఫలితాలు పొందగలరని, ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం లేదని అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. మల్లికార్జున రావు మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్ర మోడీ యోగాను ప్రపంచ వ్యాప్తంగా పాటించేలా ప్రాచుర్యం చేశారని, ప్రాణాయామ ప్రక్రియలు మానసిక ఏకాగ్రత, ప్రశాంతత కలిగిస్తాయని, ఒత్తిడితో వచ్చే మధుమేహం, అస్తమా, రక్త పోటు, గుండె నొప్పి, నడుం, మోకాళ్ళ నొప్పులు తగ్గించడానికి తోడ్పడతాయి అన్నారు. మన పురాతన కాలం నుండి ఎంతో ప్రాధాన్యత ఉన్న యోగాను మనందరం పాటించి జీవనశైలి వ్యాధులను దూరం చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరియా ఆసుపత్రి కోఆర్డినేటర్ డాక్టర్ యం. యస్. చిన్నా నాయక్, డాక్టర్ వినోద్, డాక్టర్ అనిల్ రెడ్డి, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ శిల్పిని, డాక్టర్ యశోద, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్, యోగా శిక్షకులు డాక్టర్ గీత, డాక్టర్ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## గుంటి రంగనాయక స్వామి దేవాలయంలో సుదర్శన యాగం

### నిర్వహించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దంపతులు



**కోదాడ,జూన్ 21 (మనం న్యూస్)** :తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని దశదిశలా చాటేలా పుణ్య క్షేత్రాలను అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని శ్రీ గుంటి రఘునాథ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్-ఇందిరా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ సుదర్శన యాగాన్ని ఎమ్మెల్యే దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమైక్య పాలనలో ఆదరణ లేక ప్రాభవాన్ని కోల్పోయిన దేవాలయాలు,ప్రార్థనా మందిరాలు స్వరాష్ట్రంలో పునర్వైభవం సంతరించుకుంటున్నాయి అని ఆయన అన్నారు.కేసీఆర్ సర్కారు కృషితో ఓ వెలుగు వెలుగుతున్నాయి అని ఆయన అన్నారు.ప్రజల్లోనూ ఆధ్యాత్మికత వెల్లివిరిస్తున్నది అని అన్నారు.భూలోక వైకుంఠం యాదగిరి దివ్యక్షేత్రం.. అద్భుతమైన శిల్పకళతో యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణం చేయడం జరిగింది అని ఆయన తెలిపారు.చిన్న గుడి నుంచి పెద్ద ఆలయాల వరకు ధూపదీప నైవేద్యం పథకాన్ని వర్తింపజేస్తూ వెలుగులు నింపుతున్నారు అని ఆయన తెలిపారు.దూప దీప నైవేద్య పథకం ద్వారా ఆలయ అర్చకులకు 6వేల నుండి 10వేల రూపాయాలు గౌరవ వేతనాన్ని పెంచుతూ సీఎం కేసీఆర్ గారు నిర్ణయం తీసుకున్నారు అని ఆయన అన్నారు.మైనార్టీ ప్రార్థనా మందిరాలకు సైతం పూర్వ వైభవం తెచ్చారని,సర్వమతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ సర్వమత సామరస్యాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కృషితో రాష్ట్రంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని తెలిపారు.కోదాడ నియోజకవర్గ పరిధిలో 26ఆలయాలలో దూప దీప నైవేద్య పథకం అమలు అవుతోందని తెలిపారు.ఈరోజు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పెళ్లిరోజు కావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు,పార్టీ నాయకులు వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ గుడి చైర్మన్లు,పట్టణ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అర్చకులు,భక్తులు, ప్రభుత్వ అధికారులు,దేవాదాయ శాఖ అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ సీజన్ నుంచే ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలి

## వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య



**అనంతగిరి, జూన్ 21 (మనం న్యూస్) :** ప్రస్తుత వానకాలం సీజన్ నుంచే ప్రతి రైతు కూడా తమ కుటుంబాల కోసం ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య కోరారు. బుధవారం అనంతగిరి మండలం చనుపల్లి, పాలవరం, పాలవరం తండా, కిష్టాపురం గ్రామాల్లో ఆయన చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్య యాత్రలో భాగంగా ఆ గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలతో పాటు పట్టణంలో కూడా రోజురోజుకీ రోగుల సంఖ్య పెరుగుతుందని, అనేకమంది మృతి చెందుతున్నారని, దానికి కారణం మనం నిత్యం తినే ఆహారం అన్నారు. పంటలకు విపరీతంగా రసాయన ఎరువులు, పురుగుమందులు, తెగుళ్ళ మందులు, కలుపు మందులు విపరీతంగా ఉపయోగించడం వలన రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. అలాగే భూసారం కూడా పూర్తిగా దెబ్బతింటుందని దీంతో భవిష్యత్తులో మానవుని మనుగడ కరువవుతుందన్నారు. కాబట్టి ప్రతి రైతు కూడా నేల తల్లిని కాపాడుకుంటూ, తమ కుటుంబాలు కూడా ఆరోగ్యంగా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భూసార సంరక్షణకు సేంద్రియ ఎరువులైన పశువులపెంట ఉపయోగించాలని, పచ్చి రొట్టె ఎరువులు అయినా జీలుగా, పిల్లి పెసర, జనుము, చల్లుకోవాలని అలాగే జీవామృతం ఘన జీవామృతం తయారీ విధానం తో పాటు, సహజ సిద్ధంగా పంటలపై ఆశించే చీడపీడల నివారణ కోసం ద్రావణాల తయారీ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చనుపల్లి అభ్యుదయ రైతు ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి , కళ్ళెం కృష్ణారెడ్డి, రాంబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి ఆలయం లో ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం

## వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్



**హాలియా, జూన్ 21(మనం న్యూస్) :** తెలంగాణ వచ్చిన తర్వాత మనం సాధించిన అభివృద్ధి తెలంగాణ ప్రజలకు తెలియాలని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు రోజుకు ఒక కార్యక్రమాలు చేపట్టాము.తెలంగాణ ఆలయాలు ఏవిధంగా అభివృద్ధి చేసుకున్నామొ ప్రజలకు తెలియజేయడం కోసమే ఆధ్యాత్మిక దినోత్సవ జరుపుకుంటున్నాము.పేరూరు గ్రామంలో శ్రీ స్వయంభు సోమేశ్వర ఆలయంలో కి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని ఆలయ అభివృద్ధి చేయాలని మా నాన్న 2018లో నిర్ణయించుకున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మూడు దేవాలయాలు పేరూరు 50 లక్షలు,మారేపల్లి 80 లక్షలు ముప్పారం 50లక్షల రూపాయలు మంజూరు చేశాము.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు 1800 వందల ఆలయాలను మాత్రమే పట్టించుకునే వారు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 6014 ఆలయాలకు దూప దీప నైవేద్యం కు 10000 రూపాయలు పెంచిన ఘనత కేసీఆర్ ది.ఆలయం పూజారులకు 6000 రూపాయల గౌరవ వేతనం ఇచ్చి పూజారులను ఆదుకోవాలని ముందుకు వచ్చిన నాయకుడు సీఎం కెసిఆర్‌బాబు సాయి పేట గ్రామంలో జ్యోతిశ్వరమ్మ దేవాలయం ఆలయంలో మహిళా పూజారికి కూడా గౌరవ వేతనం ఇచ్చిన ఘనత కేసిఆర్ ది. తెలంగాణ రాకముందు ఆలయాలు నిర్మించుకోవాలంటే ఆరు లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చేవారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆలయాల నిర్మించుకోవడానికి 10 లక్షల రూపాయలు పెంచిన ఘనత కెసిఆర్ కి దక్కుతుంది. ఆలయాలు కు రూ.3,00,000 చందాలు ఇచ్చే భక్తులకు అర్చనలు చేసే విధంగా రూపకల్పన చేసిన నాయకుడు కెసిఆర్ . కెసిఆర్ నాయకత్వం లో నేను ఎమ్మెల్యే అయిన తర్వాత నాగార్జునసాగర్ నియోజక వర్గంలో 14 ఆలయాలు నిర్మించాం. తెలంగానా లో కేసీఆర్ అభివృద్ధి ఎలా చేశారో భారతదేశాన్ని కూడా అలా అభివృద్ధి చేసేలా కేసీఆర్ నీ పూజారులు దీవించాలి. అనంతరం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కొత్తగా 25 మంది పూజారులకు ధూప దీప నైవేద్యం కింద నియామక పత్రాలను అందించిన ఎమ్మెల్యే నోముల భగత్. ఈ కార్యక్రమం లో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాలిటీ చైర్మన్లు వెంపటి పార్వతమ్మ శంకరయ్య, కర్ణ అనూష శరత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కురాకుల వెంకటేశ్వర్లు, బహునూతల నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ యడవెల్లి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూళిపాలా రామచంద్రయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు నల్గొండ సుధాకర్, మంద రఘువీర్ బిన్ని, దేవాలయం చైర్మన్ రాయన బోయనా రామలింగయ్య,రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మ రెడ్డి, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్ నాయక్, కో ఆప్షన్ మెంబర్ చాపల సైదులు,సర్పంచ్లు సుదారాణి నాగరాజు,మేరెడ్డి వెంకట్ రెడ్డి, సంధ్య రాము నాయక్, గొనె నరేందర్ రావు, రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, నాయకులు పోశం శ్రీనివాస్ రెడ్డి, చల్ల మట్టారెడ్డి, బైరెడ్డి వెంకట్ రెడ్డి, దోరెపల్లి వెంకన్న, భూష రాజుల క్రిష్ణయ్య,సైదా చారి, జింకల ప్రసాద్,కొంగరి రమణయ్య, రెడ్డి పల్లి జానకి రాములు, మహిళా అధ్యక్షురాలు మాధ ధనలక్ష్మి మరియు ప్రజా ప్రతినిధులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు..

# జయశంకర్‌కు ఘన నివాళి



**హాలియా, జూన్ 21(మనం న్యూస్) :** జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా హాలియా పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారిని స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నోముల భగత్ , ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ . ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు,సాగర్ మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూష శరత్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, బహునూతల నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ యడవెల్లి మహేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు నల్గొండ సుధాకర్, మంద రఘువీర్ బిన్ని,కౌన్సిలర్లు, నల్లబోతు వెంకటయ్య,కో ఆప్షన్ మెంబర్స్ చాపల సైదులు,పట్టణ ప్రధాన కార్యదర్శి దోరెపల్లి వెంకన్న, ముఖ్య నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు,వార్డు అధ్యక్షులు,వివిధ అనుబంధ సంఘాల ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు



**కోదాడ జూన్ 21(మనం న్యూస్):** స్థానిక ఏమ్మెస్ విద్యా సంస్థల లో ప్రొఫెసర్ జయ శంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి,ఎమ్మెస్ విద్యా సంస్థల సీఈవో ఎస్ఎస్ రావు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంర్ అని,తెలుగు,ఉర్దూ,హిందీ,ఆంగ్ల భాషలలో ప్రావీణ్యం కలిగి, తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన ఆశయాలను ఆచరణలో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోట రంగారావు, కళాశాల అధ్యాపకులు ప్రసాద్,జి యస్ యన్ రెడ్డి,విజయ భాస్కర్, నాగిరెడ్డి ,ఆఫీస్ సిబ్బంది సీతా రామయ్య,పందిరి ఫౌండేషన్ సభ్యులు బారి వెంకన్న,ఎల్ హెచ్ పిఎస్ నాయకులు బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసమే పథకాలు

### చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల



**మునుగోడు జూన్ 21 (మనం న్యూస్) :** ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామలకు సబంధించిన పలువురు అబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. సిఎం కెసిఆర్ పేదల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయాలను సిఎం సహాయ నిధి నుంచి అందివ్వడం జరిగిందన్నారు.ఇకపై కూడా ఎక్కువ మొత్తంలో అందిస్తామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు స్థానిక నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు పగిళ్ళ సతీష్ కుమార్ నాయకులు బొజ్జ శ్రీను, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పోలగోని సైదులు గౌడ్, పూల వెంకటేశం, ఈగ శరత్ బాబు, దుబ్బ రవి, బోయపార్తి సురేందర్, బోయపార్తి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బీర్ల ఐలయ్య



**ఆత్మకూర్ (ఎం), జూన్ 21 (మనం న్యూస్):** కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య జయ శంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వేముల మహేందర్ వర్ధంతి వేడుకలు




**భూదాన్ పోచంపల్లి,జూన్ 21(మనం న్యూస్):**మున్సిపల్ కేంద్రంలోని కోదండరామిరెడ్డి భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు తెలంగాణ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కామ్రేడ్ వేముల మహేందర్ చిత్రపటానికి నివాళులర్పించి రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ వేముల మహేందర్ చిన్న వయసు నుండి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో కీలకంగా పనిచేసే అనంతరం విద్యార్థి సమస్యలు పరిష్కారం కోసం అనేక పోరాటం నిర్వహించి అంచనంచలుగా ప్రజాతంత్ర యువజన సంఘం కీలక పాత్ర పోషిస్తూ యువతీ యువకులకు అందరినీ ఏకం చేసే సంఘటన నడిపే యువజన సంఘం ఏర్పాటు చేయడంలో ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన యువజన గారు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి అనేక సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన కామ్రేడ్ వేముల మహేందర్ అని అదే విధంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంలో జిల్లా అధ్యక్షులుగా ఉండి జిల్లా సమస్యలపై ఉపాధి హామీ కూలీల సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలకు ఎప్పటికప్పుడు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి తగిన వేతనలను ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా పోరాటం నిర్వహించి ఆయన బాటలో అమరుల ఆశాలను సాధిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రసాదం విష్ణు కోట, రామచంద్రారెడ్డి, మంచాల మధు, కృష్ణారెడ్డి, లక్ష్మయ్య, జగన్, రాజు, అలీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# యోగ చేయడం చాలా అవసరం

## డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి,జూన్21(మనం న్యూస్):** యోగ చేయడం ప్రతి ఒక్క మనిషికి చాలా అవసరం అని అంతే కాకుండా యోగ చేయడంలో మనిషిని ఎంతో ఉత్సాహపరుస్తున్నాయి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు, మున్సిపల్ కేంద్రంలోని స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్లో బోధిధర్మయోగ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొనడం జరిగింది, అనంతరం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశంలో అద్భుతాలు యోగా ఒకటని మనిషి శారీరిక ప్రశాంతతను ఆరోగ్యానికి ఎంతో గాను దోహదం చేస్తుందని యోగాను అంతర్జాతీయంగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పాటిస్తామని అన్నారు మనసును శారీరాన్ని ఏకం చేసి ఆధ్యాత్మిక అందించడమే యోగాని చెబుతారని భారత దేశంలో వేద కాలం నుంచి యోగా గ్రంధాలు చెబుతున్నాయని వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాత వెంకటేష్ యాదవ్, వైస్ చైర్మన్ భాత్క లింగస్వామి, ఎమ్మార్వో వీరా బాయ్, ఎంపీడీవో బాల శంకర్, టై అండ్ డై అధ్యక్షులు తడక రమేష్, ఇండో ఇన్ఫో పాలెం శివకృష్ణ, కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, బోధిధర్మ యోగా అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, యోగా శిక్షకురాలు కొయ్యల సంధ్య, ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ వీడం రామనాథం, ప్రధాన కార్యదర్శి కీమా విష్ణుమూర్తి, సీత కృష్ణ, కోశాధికారి కొండమడుగు మల్లేష్, సహకోశాధికారి కలవేరు చంద్రశేఖర్, నిర్వాహక కార్యదర్శి చిరువేరు బాలనరసింహ, ప్రచార కార్యదర్శి దోర్నాల బాలరత్నం, సహప్రచార కార్యదర్శి కొయ్యడ లింగస్వామి, గౌరవ సహోదరులు ఈపురి ముత్యాలు, వనం వెంకటేష్ సంగేం చంద్రయ్య, కందగట్ల చక్రపాణి, యాదిగిరి, కార్యవర్గ సభ్యులు సిరిమల్లె పరమేష్, షాపాక స్కైలాబ్, విడం విష్ణు, కటిక ఐలయ్య, కొంగరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ వైస్ ఎంపీపీ వేముల మహేందర్ రెండవ వర్ధంతి

**వలిగొండ, జూన్ 21 (మనం న్యూస్):** వలిగొండ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ రెండవ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ అమరజీవి వేముల మహేందర్ చిన్న తనం నుండే సిపిఎం పార్టీకి ఆకర్షితుడై విద్యార్థి, యువజన సంఘం, మండల డివిజన్ స్థాయిలో వివిధ హోదాల్లో పనిచేసి గుర్తింపు తెచ్చుకొని సిపిఎం మండల కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యులు గా, పులిగిల్ల-సుంకిషాల ఎంపిటీసీగా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడుగా, నిరంతరం ప్రజల కోసం పనిచేశారని అన్నారు. పార్టీలు, కులం, మతం, ప్రాంతం సంబంధం లేకుండా మండల కేంద్రంలో అందరికీ అందుబాటులో ఉండి పనిచేశాడని అన్నారు. మండల వ్యాప్తంగా ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణం చేయాలని పోరాటాలు నిర్వహించారని, మండల కేంద్రంలో సర్వే నెంబర్ 29లో 11ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని పోరాడి సాధించుకున్న చరిత్ర ఆయనకు ఉందన్నారు. ఆయన లేని లోటు సిపిఎం కు తీవ్రమైన నష్టమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కల్కురి రామచందర్, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ, మండల కమిటీ సభ్యులు బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్, దుబ్బ లింగం, నాయకులుదొడ్డి భిక్షపతి, దండెం నర్సిరెడ్డి, కవిడే కృష్ణ, తుమ్మల సంజీవ రెడ్డి, వేముల జ్యోతి బాబు, మారబోయిన ముత్యాలు, వలయ్య తదితరులు పాల్గొన్నారు.



# పైళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి,జూన్21(మనం న్యూస్):**మున్సిపల్ కేంద్రంలోని 10 వార్డ్ కి చెందిన చీరాల పద్మ గత సంవత్సర కాలంగా ఇబ్బంది పడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందడం జరిగింది, వారి కుటుంబానికి పైళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 ఆర్థిక సాయం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గునిగంటి మల్లేశం గౌడ్, చేరాల నరసింహ, అంకం యాదగిరి, చేరాల ప్రకాష్, దొడ్డమోని దినేష్ యాదవ్, గోశిక కార్తీక్, కొండ శ్రవణ్, గవ్వల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించిన నందికొండ



**నాగార్జునసాగర్, జూన్ 21 (మనం న్యూస్) :**తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నందికొండ మున్సిపాలిటీ పరిధిలో హిల్ కాలనీలోని జమా మసీదులో బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. నోముల భగత్ స్థానిక మసీదులో మత పెద్దలు శాంతి సంఘాల సభ్యులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతదేశం ప్రపంచంలోనే భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం అని భగవంతుడు ఒక్కడేనని, భగవంతుని దృష్టిలో మానవులందరూ సమానులేనని, సర్వమత సారాంశం ఒకటేనని తెలిపారు. అదేవిధంగా మసీదుకు సంబంధించిన పరిసరాలలో రోడ్లు, ముస్లిం సోదరులకు బీసీ ఇ కి సంబంధించిన పథకాలు ఏవైతే ఉన్నవో అవన్నీ అందేలా ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మ రెడ్డి, నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్బాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్ భిన్ని, కో ఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, పిడి. రాజ్ కుమార్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ అన్వరోద్దీన్,హర్షద్,షేక్ సలీం,హాజి, ఏక్బల్, షకీల్,సుభాని, సర్వర్, షబ్బీర్, మసీదు కమిటీ సభ్యులు, అధికారులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయలి



**మోత్కూరు, జూన్ 21(మనం న్యూస్) :** తెలంగాణ ఉద్యమ తొలి,మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు మోత్కూరు లో జయశంకర్ సార్ 12 వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా మలిదశ ఉద్యమాన్ని 1995 సం..లో ప్రారంభించారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్టం కోసం గల్లీ నుంచి ఢిల్లీ కాకుండా అంతర్జాతీయ సమావేశలలో తన వాణి వినిపించారన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాటి ప్రతి పక్ష నాయకుడు కేసీఆర్ కు వెనంటే ఉండి తన సలహాసూచనలు ఇవ్వడంతో పాటు రాష్టం కోసం నిరంతరం మరితపించిన బహుజన బిడ్డ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి , నాయకులు దొంతోజు, యాదగిరి, అన్నందాసు మత్స్య గిరి, మణికంత, నర్సింహ్మా, మల్లయ్య శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయానికి వెయ్యిఏళ్ల చరిత్ర

**......గుట్టపై ఏర్పాటు చేసిన సూర్య శిల్పాన్ని పరిరక్షించాలి**
**....హిందూ ధర్మ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి: పురావస్తు పరిశీలకుడు, శాస్త్రవేత ఈమని శివనాగిరెడ్డి**

**చింతపల్లి జూన్ 21(మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ హిందు ధర్మపరిరక్షణకు అందరూ కృషి చేయాలని పురావస్తు పరిశీలకుడు ప్రముఖ విద్యావేత్త ఈమని శివనాగిరెడ్డి అన్నారు.చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్) శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం కాకతీయుల రాజుల కాలంలో వేయి ఏళ్ల క్రితం సూర్య శిల్పాన్ని బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గుట్టపై 8వ శతాబ్ధం లో బైరవ విగ్రహం, క్రి.శ..సూర్యుని విగ్రహాలు కూడా ఏర్పాటు చేశారు.వీటిని సంరక్షించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.ఆంజనేయస్వామి ఆలయం ఎడమవైపు అడుగున్నర ఎత్తు, పది అంగుళాల వెడల్పు సూర్యుని విగ్రహం ఏర్పాటు చేశారు. కొండమల్లేపల్లి మండలం పడమటిపల్లి గ్రామంలో 13వ శతాబ్ధింలోని సూర్యశిల్పాం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విగ్రహాలకు మంచి రూపంతో పాటు చోళుల రాజుల కాలంలో ఏర్పాటు చేశారన్నారు. చారిత్రక విగ్రహాలు ఉండటం ప్రజలు అదృష్టంగా



భావించాలి. నేటి సమాజంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**– ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**హుజూర్‌నగర్,జూన్21,మనంన్యూస్:** అంతర్జాతీయ యోగి దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎండీఆర్ ఉన్నత పాఠశాల, ఫెరల్ ఇనిఫినిటీ పాఠశాలలో విద్యార్థుల చే యోగాసనములు, సూర్య నమస్కారాలు, ప్రాణామయం, ధ్యానసాధన, తదితర ఆసనాలను వేయించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ యోగా వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శారీరక, మానసిక, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీఆర్ పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపల్ భూపాల్‌రెడ్డి, ఫెరల్ ఇన్ఫినిటీ పాఠశాల డీసీ ప్రకాష్, హెచ్ఎం. రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆచార్య జయశంకర్‌సార్‌కు ఘన నివాళులు

**హుజూర్‌నగర్,జూన్21,మనంన్యూస్:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కొమ్ము శ్రీను, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, గుంజా భవాని, జక్కుల శంభయ్య, యడ్ల విజయ్, మున్సిపల్ మేనేజర్



యాకూబ్ పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మేరిగి అశోక్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు(ఎం), జూన్ 21 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలంలోని తుక్కాపూర్, రహీంఖాన్ ఉన్న పెట్ గ్రామల్లో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య బుధవారం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాటర్ క్యాన్లు పంపిణీ కార్యక్రమానికి వచ్చిన బీర్ల ఐలయ్య కు గ్రామస్తులు పెద్దఎత్తున్న కోలాటాలు, డప్పు చప్పుళ్ళు మధ్య స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామంలోని గడ్డంశోభ అనారోగ్యంతో బాధపడుతుండగా, అదే విధంగా ఉరుగు రంగయ్యకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నేను చేస్తున్న కార్యక్రమాలు ఓర్వలేక ప్రజల్లో ఆదరణ చూడలేక నాపై అనేక రకాలుగా ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన ప్రజల ఆశీర్వాదం నా పై ఉంటుందని అన్నారు. మీరు చేసే కుట్రలకు,మీ తాటాకు చప్పులకు భయపడనని అన్నారు. నేను కేవలం ప్రజలకే భయపడుతానని తెలిపారు. మీరు ఇంకా ఎన్ని కుట్రలు చేసిన ప్రజలసేవ చేసే లక్ష్యం తో ముందుకువెళ్తానని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో రేపు జరగబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ప్రజలందరూ ఈసారి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. భావి ప్రధాని రాహుల్ గాంధీ రైతుల కోసం రైతు డిక్లరేషన్ చేయడం జరిగిందని, దీని ద్వారా రాబోయే రోజుల్లో రైతులకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా హైదరాబాదులో ప్రియాంక గాంధీ యువతకు యువ డిక్లరేషన్ చేయడం జరిగిందని, ఈ యువ డిక్లరేషన్ వల్ల యువకులకు



పెద్దపీటవేయునట్లు తెలిపారు. అదే విధంగా గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే గ్రామాల్లో ఉందని, ఎక్కడా కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చని ఈ సీఎంను గద్దె దింపాలని కోరారు.

## అనాజీపురంలో కలుషిత నీరు సరఫరా....

**....ఇబ్బందుల్లో ప్రజలు...పట్టించుకోని అధికారులు**





**చింతపల్లి జూన్ 21 (మనం న్యూస్):** గ్రామాలకు సురక్షిత జలాలు సరఫరా చేస్తున్నామని సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఆదేశిస్తోంది. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం అనాజీపురం, ఇదంపల్లి, తదితర గ్రామాల్లో మిషన్‌భగీరథ నీటిపైపులు పగిలిపోవడం ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పగిలిపోయిప నీటి పైపులకు మరమ్మతులు చేపట్టి సురక్షిత జలాలు అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ...సురక్షిత జలాలు సరఫరా చేయాలి: నీరుకంటి వాసు, ఇదంపల్లి గ్రామంమిషన్‌భగీరథ నీటి పైపులకు త్వరితగతిన మరమ్మతు పనులు చేపట్టి సురక్షిత జలాలు సరఫరా చేయాలి. కలుషితనీరు సరఫరా కావడం ద్వారా రోగాల భారిన పడాల్సిన పరిస్థితి నెలకొంది.

## ఘనంగా యోగాదినోత్సవ వేడుకలు



**చింతపల్లి జూన్ 21(మనం న్యూస్):** యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలోని భాజపా అధ్యక్షుడు శివర్ల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం యువకులు యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు హాజరై మాట్లాడుతూ....నేటి సమాజంలో యోగాసనాలు చేయడం ద్వారా ఆరోగ్యకరంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు.

## కేటిఆర్ సభను విజయవంతం చేయండి



**తుంగతుర్తి జూన్ 21 మనం న్యూస్:** ఈ నెల 26న నిర్వహించే ప్రగతి నివేధిక సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పుర శాఖ మాత్యులు కేటిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిహజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సభ స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ నాయకత్వంలో జరుగుతున్న సందర్భంగా, ప్రతి గ్రామం నుండి 100 మందికి తగ్గకుండా గిరిజన మహిళలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకూ నాయక్, మోహన్‌లాల్, ధర్మా నాయక్, రాంధర్, సక్రు, రెడ్యా, బిక్షం, శ్రీను, రమేష్, యాదగిరి, దేవా, సోములు, హన్మంతు, రవి, రాజు, భాను, శంకర్, రాము, రవి, సక్రు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో దేవాలయాలకు పూర్వవైభవం

– ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలి – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్/మేళ్ళచెర్వు,జూన్21,మనంన్యూస్:** సమైఖ్య పాలనలో ఆధరణ లేక దేవాలయాలు వాటి ఉనికిని కోల్పోతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర అవతరించి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ఏర్పడ్డ ప్రభుత్వ పాలనలో దేవాలయాలకు పూర్వవైభవం వచ్చిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, మేళ్ళచెర్వులోని శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక ఉత్సవాల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హజరై ఆలయ పాలకవర్గం, అర్చకులు ఎమ్మెల్యే సైదిరెడ్డి ఘనస్వాగతం పలికి శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... హిందు, క్రిష్టియన్, ముస్లీం దేవాలయాలకు అధికనిధులు కేటాయించి అభివృద్ధి చేస్తూ దేవాలయంలో పనిచేస్తున్న అర్చకులకు, సిబ్బందికి వేతనాలు, నిత్య దూప, దీప, నైవేధ్యాలకు ప్రత్యేక నిధులు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వందన్నారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు పెంచుకోవాలని, అన్ని మతాలకు, పండుగలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజారావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఈవోలు గుజ్జుల కొండారెడ్డి, చలపతిరావు, ఆలయ కమిటీ చైర్మన్లు సాతులూరి వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, ప్రధానార్చకులు అలహరినర్సింహచార్యులు, ధనుంజయశర్మ, విష్ణుశర్మ, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.





## ముస్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యం..!

ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ, జూన్ 21 (మనం న్యూస్):** మిర్యాలగూడ మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు,మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ అన్నారు.మున్సిపల్ ఆఫీసు రెండవ ఫ్లోర్ లో నూతనంగా నిర్మించిన కౌన్సిల్ హాల్ ను ప్రారంభించి మాట్లాడారు.ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్న ఉద్దేశంతో మున్సిపాలిటీ భవనాన్ని అధికారులకు పాలకవర్గానికి అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణ మార్పులు చేసినట్లు చెప్పారు.మిర్యాలగూడ మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పన,ఇతర అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు చెప్పారు.వారి వెంట రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు,కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, సాధినేని స్రవంతి శ్రీనివాస్,పత్తిపాటి సంజన నవాబ్,చిలుకూరి రమాదేవి శ్యామ్, కమిషనర్ రవీంద్ర సాగర్ తదితరులున్నారు.

# సర్వరోగ నివారిణి యోగ



**చిట్యాల,జూన్21(మనం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ ఆర్గనైజేషన్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో పెద్దకాపర్తి గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ హాజరై విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. యోగ డే సందర్భంగా పల్లపు బుద్ధుడు పాఠశాల విద్యార్థులచే యోగా ఆసనాలు, ప్రాణాయామం బస్రిక, మెడిటేషన్ సాధనలు నేర్పించారు. సర్వరోగ నివారిణి యోగ అని అన్నారు, ప్రతినిత్యం యోగ చేయడం ద్వారా ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారని మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ సభ్యులు ముఖ్యఅతిథి బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ కి, పెద్ద కాపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగచారీ కి, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ నిలకంతం నరేష్ కి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లోకందర్ రెడ్డి , శకుంతల, లచ్చిరెడ్డి, రామ్ భోపాల్, కైలాసం, జ్ఞానేశ్వర్ చారి , నాయకులు గంజి గోవర్ధన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటరీస్ పాకాల దినేష్, బూత్ అధ్యక్షుడు మోర ధనుంజయ , మర్రి హరీష్ రెడ్డి, ,అనగంటి తిరుమలేష్,గుండెబోయిన నర్సింహ, కాటం సందీప్ యాదవ్ , ఈరటి తేజ , బత్తుల శివ, అనగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిట్ సొల్యూషన్స్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చిట్యాల, జూన్ 21(మనం న్యూస్):** చిట్యాల పురపాలికలోని సిట్ సొల్యూషన్స్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం లో. 21-06-23న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి పల్లపు బుద్ధుడు విద్యార్థులకు యోగ గురించి యోగ చేయడం వల్ల వచ్చే లాభాల గురించి వివరిస్తున్న దృశ్యం. ఈ కార్యక్రమం లో సంస్థ డైరెక్టర్ గంజి శ్రీరామ్ పాల్గొన్నారు.

# మల్లారెడ్డిని పరామర్శించిన రాష్ట్ర నాయకులు

**ఆత్మకూరు(ఎం), జూన్ 21 (మనం న్యూస్):** మండలంలోని పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన బీజేపి మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి తల్లి విమలమ్మ వారం రోజుల క్రితం మృతి చెందొాది. బీజేపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి పుల్లాయిగూడెం గ్రామానికి వెళ్లి మల్లారెడ్డి తో పాటు కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. వారి వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం పడాల శ్రీనివాస్, సూదగాని హరిశంకర్ గౌడ్, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తుల అమరేందర్, గూడూరు నర్సోతం రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు బొట్టుఅబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి, జిల్లా మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి గుర్రం చైతన్య, మేడ్చల్ జిల్లా మహిళా మోర్చ నాయకురాలు సుహాసిని, వివిధ మండలాల అధ్యక్షులు కల్లెం శ్రీనివాస్, మరాఠీ బీరప్ప, దూసరి రాఘవేంద్ర, లక్ష్మి నారాయణ, జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య, మండల ఉపాధ్యక్షులు నాగ్రముల రామ లింగయ్య, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు లోడి మానికంత్, మండల నాయకులు చిలుముల నరసింహారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, లోడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



**వలిగొండ, జూన్ 21 (మనం న్యూస్) :**తెలంగాణ స్వాప్నికుడు, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా వలిగొండ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ వలిగొండలో గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహంకు పూలదండ వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గంగాధర్ రాములు, మాజీ ఎంపీటీసీ ఐటి పాముల సత్యనారాయణ, మండల్ టిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ ఐటిపాముల రవీంద్ర, మండల యూత్ అధ్యక్షుడు పల్సర్ రాజు, ఎల్లంకి నాగరాజు, పబ్బు స్వామి, బలుగూరు నరేష్ రెడ్డి, మన్యం ప్రకాష్ రెడ్డి, పబ్బు సెట్టయ్య, అఫ్రోజు, సాయిని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవం

**మోత్కూరు, జూన్ 21(మనం న్యూస్) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా వలన మానసిక ప్రశాంతత మనసు నిచ్చలంగా ఉండి మంచి ఆలోచనలకు ఆరోగ్యం సత్ప్రవర్తనతో ఉంటుందని ఏకాగ్రత పెరుగుతుందని అందు వలన యోగా ధ్యానం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు సజ్జన మనోహర్ మరాఠి అంజయ్య సొల్లేటి నరేష్ జక్క మోహన్ రెడ్డి బిరుదు శీను ఇండ్ల రాంప్రసాద్ పెండెం వెంకటేశ్వర్లు సుదర్శన్ మణికంత విద్యార్థులు తదితరులు



# బిఆర్ఎస్ పార్టీలో కనీస గౌరవం లేదు

**ఉద్యమ ద్రోహులకు పదవుల్లో, ఉద్యమ నాయకులు కూలీ పనుల్లో**
**రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం**
**తెచ్చుకున్న తెలంగాణలో బానిసలుగా మారకూడదని నిర్ణయం**
**గులాబి పార్టీని వీడిన సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి, శనగాని, మోదుగుల**



**సూర్యాపేట జూన్ 21 మనం ప్రతినిధిః** అధికార బిఆర్ఎస్ పార్టీలో సామాన్య నాయకులు, కార్యకర్తలకు కనీస గౌరవం దక్కడంలేదని, అందుకే పార్టీని వీడవల్సి వస్తుందని మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సూమారు 25 మంది అసంతృప్తి నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీని వీడుతున్న ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ........ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిం దని, ముఖ్యంగా ధరణితో రైతులు దగా పడి తమ భూములను కొల్పోయారని, రాష్ట్ర వ్యాప్తంగా 25వేల మంది రైతులు తమ భూములను కొల్పోయి కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం కేసిఆర్, కేటిఆర్, హరిష్‌రావు, కవిత, సంతోష్‌రావు కనుసన్నల్లో పాలన కొనసాగుతుందని విమర్శించారు. జిల్లాలో గత 2018 సాధారణ ఎన్నికల అనంతరం మంత్రి స్వయంగా తనను సంప్రదించి పార్టీలోకి ఆహ్వానించాడని, ప్రజల అభివృద్ధి కోసం తాను పార్టీలో చేరానని, అప్పటి నుండి కనీసం నమ్ముకున్న ప్రజలకు, కార్యకర్తలకు సేవ చేయలేక పోయానని ఆవేదనవ్యక్తం చేశారు. 30 ఏండ్ల తన రాజకీయ జీవితంలో ఎన్నో అభివృద్ధి పనులను చేశానని, జిల్లా కేంద్రంలో నూతన వ్యవసాయ మార్కెట్ రూపకల్పన నా హయంలోనే అప్పటి ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లానని, దాని ఫలితంగానే ఇప్పుడు అన్ని వసతులతో మార్కెట్ ఏర్పాటు జరిగిందని, అంతేకాకుండా తెలుగు దేశం పార్టీ హయంలో హైటెక్ బస్టాండ్, ఎస్వీ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు, వంద పడకల ఆసుపత్రిని తీసుకురావడంలో తాను కీలక భూమిక పోషించాని గుర్తు చేశారు. అదేవిధంగా తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడుగా రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా కొనసాగానని, అలాంటి సీనియర్ నాయకుడినైనా తనను కనీసం గుర్తించకపోగా, గత 8 నెలల నుండి క్యాంపు కార్యాలయం ఎందుకు రావడంలేదనికూడా అడగలేదని, తననుండి సలహాలు, సూచనలు తీసుకోడానికి సుముకతను చూపించిన పార్టీలో ఉండటం ఎందుకని, ఆలోచించి కార్యకర్తల అభిష్టం మేరకు హస్తం పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. త్వరలో వేల సంఖ్యలో నాయకులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు కౌన్సిలర్లతో కలిసి నియోజకవర్గంలో భారీ సభను ఏర్పాటుచేసి కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరైన పార్టీ గెలుపు కృషి చేసి 20 వేల మేజార్టీతో ఘన విజయం సాధిస్తామని తెలిపారు. పార్టీని వీడిన వారిలో నేరేళ్ల మదు, భాస్కర్, మధు, సకినాల కృష్ణ, గొపగాని గిరి తదితరులు ఉన్నారు.

**మంత్రి చెప్పుడు మాటలు విని తనను దూరం చేసుకున్నాడుః శనగాని**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఎవరో చెప్పిన మాటలు విని, ఎంతో నమ్మకంగా పని చేసిన తనను దూరం చేసుకున్నాడని, పార్టీ అభివృద్ధి కొసం నిరంతరం కృషి చేశానని, రాజకీయ గురువైన గన్నారెడ్డితో కలిసి 2015లో బిఆర్ఎస్ పార్టీలో చేరానని, అప్పటి నుండి పార్టీ ఏ పిలుపునిచ్చిన సైనికుడిలా పని చేశానని తెలిపారు. అంతే కాకుండా మంత్రి పేరుతో నిరంతరంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తు వస్తున్నానని, అయినప్పటికూడా కనీసం తనను పట్టించుకోకపోవడంతో పార్టీ వీడుతున్నట్లు పేర్కొన్నారు. ఇకనైన నిస్వర్థంగా పనిచేసే నాయకులను గుర్తించాలని,లేకుంటే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, నాలాగే ఇక్కడి వారంత బాధితులన్నారు.

# జెడ్పీ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు

**మునుగోడు, జూన్ 21(మనం న్యూస్)** ః మునుగోడు జడ్పిటిసి, జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్ జిల్లా పరిషత్ నిధుల ద్వారా మునుగోడు మండలంలోని పలు గ్రామాలకు సాంక్షన్ అయిన రూ.35.50 లక్షల పనుల వివరాలను పత్రికాముఖంగా తెలియజేశారు. మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలో – అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు 1.50 లక్షలు. గుండ్లోరి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో – వాటర్ పైపులైను నిర్మాణం కొరకు 1.50 లక్షలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు ఖు 1.50 లక్షలు. కోతులారం గ్రామపంచాయతీ పరిధిలో – స్కూలు కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు 2.00 లక్షలు, చీకటిమామిడి గ్రామపంచాయతీ పరిధిలో – అంగన్వాడి కేంద్రం రిపేరు కొరకు 1.50 లక్షలు, కొరటికల్ గ్రామపంచాయతీ పరిధిలో – అంగన్వాడి కేంద్రం రిపేరు కొరకు 1.50 లక్షలు, స్కూలు రిపేరు పనుల కొరకు 1.50 లక్షలు, చోల్లేడు గ్రామపంచాయతీ పరిధిలో – వాటర్ పైపులైను నిర్మాణం కొరకు – 4.00 లక్షలు, కోతులారం గ్రామపంచాయతీ పరిధిలో – వాటర్ పైపులైను నిర్మాణం కొరకు 3.00 లక్షలు, మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవి గూడెం – ఎస్సీ స్మశాన వాటిక లోని స్థానాలు గదుల మిగులు పనుల కొరకు 5.00 లక్షలు, మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవి గూడెం – కమ్యూనిటీ హాలులో మిగులు పనుల కొరకు 5.00 లక్షలు, మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని – నల్లగొండ రోడ్డు లోగల ఎస్సీ (మాదిగ) స్మశాన వాటికలో స్థానాల గదుల నిర్మాణం కొరకు 7.50 లక్షలు. మొత్తము రూ .35.50 లక్షలు జిల్లా పరిషత్ జడ్పిటిసి నిధుల ద్వారా మంజూరు అయినట్లు తెలియజేశారు, సంబంధిత పనులను త్వరలో



ప్రారంభిస్తామని తెలియజేశారు, అదేవిధంగా ఇందుకు సహకరించిన జిల్లా మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి , ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

**చిట్యాల, జూన్21(మనం న్యూస్):** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన జాల మల్లయ్య వయసు 65 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించగా వారి పార్థిహదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం వారి వెంట నర్రా వేణు రెడ్డి ఏర్పుల పరమేశ నరేందర్ రెడ్డి బెల్లం ప్రవీణ్ మహిళా పవన్ బొడిగ దినేష్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.



## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్,జూన్21, మనంన్యూస్ః** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మహిళకు బీ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లెడ్‌డోనర్ నాగరాజుతో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి బీ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు నాగరాజును అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ వ్యవస్థాపకులు పినపారాళ్ళ వంశీ, సాయిలు మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## రైతులకు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలి

**– రాష్ట్రరైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్**



**హుజూర్‌నగర్,జూన్21,మనంన్యూస్ః** తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలోని గోవిందపురం కాలనీలో బుధవారం రైతుసంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రరైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... రైతులకు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలని, రైతురుణ మాఫీకి వెంటనే నిధులను విడుదల చేసి రైతులను ఋణ విముక్తులను చేయాలని, ఖరీఫ్ సిజన్‌లో రైతులకు అవగాహణ కార్యక్రమాలు చేపట్టి సబ్సిడీపై ఎరువులు విత్తనాలు అందజేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం పట్టణ కార్యదర్శి మామిడి నర్సయ్య, జడ వెంకన్న, కంచెర్ల నర్సిరెడ్డి, వెంకటనర్సిరెడ్డి, చిన్ననర్సిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.
సుధాకర్ కు ఆర్థిక సహాయం అందజేస్తున్న కూరెళ్ళ నిహారిక

## సుధాకర్ కు ఆర్థిక సహాయం అందజేస్తున్న కూరెళ్ళ నిహారిక



**మోత్కూర్, జూన్ 21(మనం న్యూస్) ః** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోతుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో గల 12వ వార్డు గాంధీ నగర్ లో బి ఆర్ ఎస్ నాయకులు కురెళ్ళ సుధాకర్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న తోటి కార్యకర్తకు 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి తన కూతురు కూరెళ్ళ నీహారిక పుట్టిన రోజు సందర్భంగా తన చేతుల మీదుగా సుధాకర్ కు 4వేల రూపాయలు మందులు అందించారు వారితోపాటు మోత్కూర్ మున్సిపాలిటీ యూత్ ఉపాధ్యక్షులు, కూరెల్ల ఇంద్రశేఖర్, చుక్కా అశోక్, మోత్కూర్ మున్సిపాలిటీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి,కూరెళ్ళ రమేష్, మోత్కూర్ మున్సిపాలిటీ భవన నిర్మాణ అధ్యక్షులు, బందెల శ్రీను, కూరెళ్ళ రమేష్,పల్లె బిక్షం,మెంట యాదగిరి, కూరెళ్ళ భాష, నవీన్, కూరెళ్ల సైదులు, యాదగిరి, నరేష్,ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కేసీఆర్ ప్రభుత్వం దళితులకు చేసిందేమీ లేదు. – నూనె వెంకట్ స్వామి



**చిట్యాల,జూన్ 21 (మనం న్యూస్):** దళిత బంధు పథకం నకిరేకల్ నియోజకవర్గంలోని 6 మండలాల్లోని 6 చిన్న గ్రామాల్లో నిండ 100 కూడా నిండని యూనిట్లతో దళిత బంధు పథకాన్ని అమలుచేసి, దిగ దిగంతాలు ఆకాశమంతా దద్దరిల్లే విధంగా ప్రచారం మాత్రం చేసుకుంటున్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో 20 వేల దళిత కుటుంబాలు ఉన్నాయి. దళితుల్లో నూటికి 90 శాతం మంది భూమి లేని నిరుపేదలు ఉన్నారు. ఆవిధంగా చూస్తే దళితుల్లో నియోజకవర్గంలో దళిత బంధు పథకానికి 18 వేల దళిత కుటుంబాలు అర్హత గలిగి ఉన్నారు. వీరందరికీ పథకాన్ని అమలు చేయకుండా దళితులకు ఎంతో చేశామని ప్రగల్భాలు చెప్పడం కేసీఆర్ ప్రభుత్వం మానుకోవాలి. లేదా 18 వేల కుటుంబాలకు దళిత బంధు అయనా అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నామని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. చిట్యాలలోని భువనగిరి రోడ్డులోగల పార్టీ ఆఫీస్ లో జరిగిన దళితుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం గత 9 ఏళ్ళుగా దళితులకు ఒరగబెట్టింది ఏమీలేదు. దళిత బంధు పథకం లాగానే డబుల్ బెడ్ రూమ్, ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి లాంటి ఏ పథకం కూడా సరిగ్గా అమలు చేయలేదు. ఎన్నికల ముందు ప్రకటించిన ఖాళీ స్థలాల్లో స్వంత ఇంటి నిర్మాణం పథకాన్ని 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచి, త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశానికి బెల్లపు కిషన్ అధ్యక్షత వహించారు. ఇంకా ఈ సమావేశంలో చిట్టిమళ్ళ శ్రవణ్ కుమార్, రొయ్య అంజయ్య, ఉయ్యాల లింగ స్వామి గౌడ్, బండ్ల మల్లేశ్, గండమళ్ళ లక్ష్మయ్య, గండమళ్ళ స్వామి, గండమళ్ళ కిషన్, గండమళ్ళ యాదయ్య, వల్లమళ్ళ యాదగిరి, మందుగుల నాగరాజు, మందుగుల సుమన్, బండారు సునీత, నూనె యాదగిరి, నూనె సంజీవ, వల్లమళ్ళ విజయ్, దొడ్డి యాదయ్య, మంత్రి నరేందర్, మంత్రి యాదగిరి, గాదరి విష్ణు, దేవతల వంశీ, బెల్లపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా యోచనలో ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్

**ఆత్మకూరు(ఎం), జూన్ 21 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు మేడి శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది . బి ఆర్ ఎస్ పార్టీలో అసంతృప్తితో ఉన్న మేడి శ్రీనివాస్ పార్టీకి రాజీనామా ఈ నెల 27 వ తేదీ మంగళవారం రోజున చేస్తారని విశ్వసనీయ వర్గాల సమాచారం. బి ఆర్ ఎస్ నేత శ్రీనివాస్ తో పాటు మరికొంత మంది కూడా ఆయన బాటలోనే పార్టీ వీడి వెళ్లిపోతున్నారని సమాచారం. బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి మేడి శ్రీనివాస్ వేరే ఏ పార్టీ లోకి వెళ్లిపోతారో అని ఎవరుకి అంతు చిక్కని ప్రశ్నగా మారింది. బి ఆర్ ఎస్ నేత శ్రీనివాస ఏ పార్టీ మారే యోచనలో ఉన్నారు అని అడిగిన ప్రశ్నకి సమాధానం చెబుతూ నేను ఎక్కడన్నా ఏ పార్టీలో ఉన్న ప్రజల కోసం ప్రశ్నిస్తా ప్రజల కోసమే జీవిస్తా అని అన్నారు. భవిష్యత్ కార్యాచరణ తరువాత ప్రకటిస్తా అని తెలిపారు .



# పాస్ బుక్ ప్రింటింగ్ ప్రారంభించిన ఏపిజివిబి రీజనల్ మేనేజర్

**పెద్ద అడిశర్లపల్లి జూన్ 21(మనం న్యూస్) :** పి.ఏ.పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఖాతాదారుల కోసం ఐరిక్స్ బ్యాంకు మిత్ర దగ్గర పాస్ బుక్ ప్రింటింగ్ మిషన్ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఐరిక్స్ టెక్నాలజీస్ సంస్థ ద్వారా రీజనల్ మేనేజర్ ప్రారంభించారు. రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకుమిత్ర సేవలను మరియు బ్యాంకు సంబంధించిన ఇన్సూరెన్స్ ల గురించి చెప్పటం జరిగింది.ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన,ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ మరియు ఎస్బిఐ లైఫ్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో నోడల్ ఆఫీసర్ రాజశేఖర్ ఐరిక్స్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జి భానుచందర్ బ్యాంక్ మేనేజర్ నాయక్,ఫీల్ ఆఫీసర్ బ్యాంకు మిత్ర మల్లికార్జున్ మరియు బ్యాంకు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న సబ్బురూపను

## సన్మానించిన పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు కూరెళ్ల పరమేష్

**మోత్కూరు, జూన్ 21(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన విద్య దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సబ్బు రూప ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నందుకు గాను గురుకుల పేరెంట్ కమిటీ తరఫున మరియు పాఠశాల స్టాఫ్ అందరు కలిసి ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గురుకుల పేరెంట్ కమిటీ అధ్యక్షులు కూరెళ్ళ పరమేష్, ఉపాధ్యక్షులు మందుల కిరణ్, ప్రధాన కార్యదర్శి సూరారం భాస్కర్ , కూరెళ్ళ మహేష్, మెంట నర్సింహా తదితరులు పాల్గొన్నారు



## ఫ్యూజన్ ఫిట్నెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నాగార్జునసాగర్, జూన్ 21 (మనం న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు యోగా గురువు హనుమ కుమార్ ఫ్యూజన్ ఫిట్నెస్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమమంలో స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రి ఆయుష్ సిబ్బంది, డీఏ వి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, చలకుర్తి జవహర్ నవోదయ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు యోగా గురువు హనుమకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, యోగాతో శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా లభిస్తుందని, మానసిక రుగ్మతలు తొలగిపోతాయని, మనసులో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు అరగంట యోగాసనాలు చేయాలనితెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**పెద్దఅడిశర్లపల్లి జూన్ 21(మనం న్యూస్) :** పిఏపల్లి మండలం దుగ్యాల గ్రామం లోని కొన్ని రోజుల క్రితం మరణించిన పంగ ఆంజనేయులు కు నివాళులు అర్పించి అతని ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుతూ వారి భార్య పిల్లలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఆ పిల్లల పై చదువులకు తన వంతుగా చదివినంతవరకు ప్రతి సంవత్సరం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది విద్యార్థులు బాగా చదువుకోవాలని చదువు ఉంటేనే మనం ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో దుగ్యాల గ్రామ ఉపసర్పంచ్ అకనబోయిన శ్రీనివాస్ యాదవ్,దుగ్యాల గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెబోయిన వెంకన్న, మాజీ సర్పంచ్ ఆడెపు నర్సింహా,మల్లెబోయిన మదార్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం అస్యూరెన్స్ క్రింద ప్రత్యేక అభివృద్ధి పథకం పనులు

**ఖమ్మం, జూన్ 21:** సీఎం అస్యూరెన్స్ క్రింద ప్రత్యేక అభివృద్ధి పథకంలో మంజూరయిన పనులను వెంటనే గ్రౌండింగ్ చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సీఎం అస్యూరెన్స్ ప్రత్యేక అభివృద్ధి నిధుల పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక1గుప్తా, సిపిఓ శ్రీనివాస్, జెడ్పి సిఇఓ అప్పారావు, పీఆర్ ఎస్ఇ సుదర్శన్, పీఆర్, ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్ ఇఇలు కెవికె. శ్రీనివాస్, చంద్రమౌళి, శ్యామ్ ప్రసాద్, రంజిత్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మునిసిపల్ కమిషనర్లు రమాదేవి, వెంకటేశ్వర్లు, సుజాత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.